నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 8





## గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడ రాజభవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఆమోద తీర్మానం నివేదిక సమర్పించినట్లు సమాచారం.

## మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం

### జాతిపిత చూపిన బాటలో మనందరం నడుద్దాం

### నివాళులర్పించిన మంత్రి స్వామి, మేయర్ సుజాత, జేసి గోపాలకృష్ణులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అహింసతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక గాంధీ రోడ్డులోని గ్రామచావడి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, పలు సంఘాల నేతలు, జిల్లా అధికారులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలకు, సేవలకు గుర్తింపుగా ఆయనను మనం జాతిపితగా గౌరవించుకుంటున్నామన్నారు. స్వపరిపాలన, సుపరిపాలన గాంధీజీ ఆశయాలని, ఆయన చూపిన బాటలో మనమందరం

మిగతా 3లో



## ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: స్పర్శ కుష్టు నివారణ పక్షోత్సవాల వాల్‌పోస్టర్లు, కరపత్రాలు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనను మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని 15 రోజులు పాటు ఫిబ్రవరి 13 వరకు అవగాహన, ఇంటింటి సర్వే జరుగుతుందని, అందుకు జిల్లా ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లెప్రసీ ఇంచార్జ్ డాక్టర్ మహమ్మద్ సాధిక్, డిస్టిక్ ఇమ్యు నైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రద్యుత్‌కుమార్, డాక్టర్ బి.వీరబ్రహ్మం, ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్, డిస్టిక్ లెప్రసీస్ ఎయిడ్స్, టిబి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'బంగారు బాల్యం'పై ప్రత్యేక దృష్టిసారించాలి

### బాలికల ఆరోగ్యం, సంతోషం, సురక్షిత, సాధికారితే లక్ష్యంగా అమలు

### 'బాలల హక్కుల చట్టాల'పై అవగాహన సదస్సులో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






మార్కాపురం, మేజర్‌న్యూస్ : బాలికలకు స్వేచ్ఛ, సాధికారత అత్యంత ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగానే జిల్లాలో 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. బాలల హక్కుల చట్టాలపై గురువారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఎంపిడివోలు, ఎంఈవోలు, సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్‌లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ సహదిత్ త్రివినాగ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు, ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలు ఎదిగేలా 'బంగారు బాల్యం' కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపం స్థాయి నుంచి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రధమ స్థానంలో ప్రకాశం జిల్లా ఉండేలా మార్పు తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ దిశగా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టరు ప్రస్తావించారు. వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు. అర్హతను బట్టి ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా ఎంపిడివోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మహిళా పోలీసు తన పరిధిలో ఉన్న బాలికల వివరాలతో ప్రత్యేక రిజిస్టరు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. సమాజంలో బాల్య వివాహాలు జరుగకుండా తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, డిసిపివో దినేష్ కుమార్, డిఎస్పీ యు. నాగరాజు, డిఎల్‌డివో శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఏఆర్‌డిఎస్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి సునీల్, తహసీల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజల్లో నమ్మకం పెరిగేలా పనిచేయాలి

### సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

### కాలయాపన చేస్తే చర్యలు

### తర్లుపాడు, కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ

8 లో...



## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

8 లో...

## క్షతగాత్రాలను పరామర్శించిన ఛాయిస్ కర్మాగారం వైద్య బృందం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం యాజలి గ్రామం వద్ద ఛాయిస్ మెరైన్ కర్మాగారంలో లో విధులు నిర్వహిస్తున్న రోజువారీ కార్మికురాలు సిహెచ్ త్రివేణి మంగళవారం విధుల్లో ఊపిరి అందక ఆకస్మిక స్థితిలో పడిపోగా కంపెనీ సూపర్వైజర్ హుటా హుటిగా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఛాయిస్ కంపెనీ వైద్య బృందం గురువారం ఏరియా ఆసుపత్రి లో త్రివేణిని పరామర్శించి ఊపిరితిత్తుల ఎక్సరే రిపోర్టులను చరవాణిలో పరిశీలించి డాక్టర్ భరత్ తో ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. త్రివేణి కు తోటి కార్మికులు సహాయకులుగా ఉన్నారు.

## పురపాలక సంఘం కార్యాలయంలో గాంధీ వర్ధంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయము నందు మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పూలమాలతో వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ అని అభివర్ణించారు.అహింస అనే ఆయుధంతో సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దాస్యశృంఖలాల నుంచి భరతమాత కు విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్ళూరు లో సీనియర్ జర్నలిస్ట్ తూము శ్రీనివాస రెడ్డి కుమార్తె హిమ వర్షిణి వివాహానికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హాజరై నూతన వధూవను ఆశీర్వదించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ రాచకొండ వెంకటరావు, సమర, బడే, లక్ష్మి నారాయణ, గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పీ.సూర్య నారాయణ, నీటి సంఘం అధ్యక్షులు శివనాగిరెడ్డి, ఆది నారాయణ రెడ్డి, ఎఫ్రామ్, తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ అడ్మిషన్లు ప్రారంభం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఐటిఐ రెండవ సంవత్సరముల కోర్సులు పాసైన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ రెండవ సంవత్సరంలో అడ్మిషన్ పొందుటకు ప్రభుత్వ ఐటిఐ నిజాంపట్నం కాలేజీలో బ్రిడ్జి కోర్సును నిర్వహిస్తున్నామని ప్రధానా చార్యులు ఎన్. సుధాకర్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి కోర్సులను ఫిబ్రవరి 21వ తేదీ వరకు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఐటిఐ రెండు సంవత్స రాల కోర్సు ఉత్తీర్ణులైన వారు నేరుగా మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కోర్సులో నేరుగా రెండవ సంవత్సరంలోకి అడ్మిషన్ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను ప్రభుత్వ ఐటిఐ నిజాంపట్నం నందు వెంటనే సమర్పించాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు కార్యాలయం పని వేళలో సంప్రదించాలని ఇందుకు 9963509246 జీ.వి. ఆర్. ఎన్. ప్రసాద్ రావు, మరియు 8309914256 ఫోన్ నెంబర్ కి సంప్రదించాలన్నారు.

# అహింసా పోరాటయోధుడు మహాత్మాగాంధీ



అద్దంకి, మేజర్‌న్యూస్: అహింసా పోరాట యోధుడు మహాత్మా గాంధీ అని పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.శ్రీనివాసమూర్తి అధ్యక్షతన మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించి, చుక్క రక్తం కూడా కారకుండా దేశానికి స్వాతంత్ర్యం సంపాదించడం లో ముందుండి పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోవి శ్రీనివాసరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, దామా నాగేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, కె.హనుమంతరావు, బసవయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

## గాంధీ స్ఫూర్తి అజరామరం



బాపట్ల, మేజర్‌న్యూస్: గాంధీజీ బోధనలు నిత్య నూతనమైనవి అవి సర్వకాలాలలో సర్వదేశాలలో ఆచరణీయమైనవి. ఎన్నటికీ ప్రాసంగికత కోల్పోవు. గాంధీజీ కేవలం భారతీయులనే కాక ప్రపంచవ్యాప్తంగా ఎందరినో ప్రభావితం చేశారు. కేవలం కొల్లాయి కట్టుకొని భారతీయులతో మమేకమయ్యారు. వారికోసం తన సర్వస్వాన్ని త్యాగం చేశారు. గాంధీజీ 77 వ వర్ధంతి సందర్భంగా గురువారం పోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ సలీమా, ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, సీనియర్ అసిస్టెంట్ సాల్మన్ రాజు సిబ్బంది భవాని, గౌరీ సాయి పాల్గొన్నారు.

## అహింసా శాంతిమార్గం గాంధీజీ మార్గం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు జడ్పిటిసి మారం వెంకట రెడ్డి మొదట మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, పోశం శ్రీకాంత్ రెడ్డి, సమర, కే.రామయ్య, ఎఫ్రాం, సర్పంచ్ వలి, తాసిల్దార్ ఇమ్మానియేల్ రాజు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డీకే పట్టాల పంపిణీకి అధికారులు చొరవ చూపాలి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండల పరిధిలోని యనమదల గ్రామంలో 19 ఎకరాల 50 సెంట్లు 50 మంది షెడ్యూల్ కులాలకు చెందిన వారు 2014లో ప్రొక్లైనర్‌తో తుమ్మ చెట్లు తొలగించడం జరిగింది. దాదాపు 10 సం.ల నుండి బాగుచేసుంటూ సాగు చేస్తున్నారు. అప్పటి నుండి రూ.1,30,000 ఖర్చు అయ్యాయని అన్నారు.భూమి కొలిచి పట్టాలు మంజూరు చేయమని రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతూ ఉన్న పట్టించుకోలేదు, అసైన్మెంట్ కమిటీ పెట్టించి, భూమిని కొలిచి డీకే పట్టాలు మంజూరు చేయమని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ గ్లోరియా తహసిల్దార్ కాకి రవికుమార్ వినతి పత్రాలు అందజేశారు. తహసిల్దార్ ప్రభుత్వ భూములకి బోర్డులు ఏర్పాటు చేశారు. అసైన్మెంట్ కమిటీ మీటింగ్ పెట్టించాలి అంటే పర్చూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించాలని అధికారులు తెలిపారు. 2014లో గత ప్రభుత్వంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కి వ్యవసాయ శాఖ మంత్రికి వినతి పత్రాలు అందజేశారు ఆ రోజు నుండి ఈరోజు వరకు మండల రెవెన్యూ అధికారులు పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి, డీకే పట్టాలు మంజూరు చేయమని షెడ్యూల్ కులాల వారు కోరుతున్నారు.

# గుండెపోటుతో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు మృతి



నగరం, మేజర్‌న్యూస్ : తన విధుల్ని నిర్వర్తించకుండా అడ్డుకుని అక్రమంగా ఉద్యోగం నుంచి తొలగించటంతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మండల పరిధిలోని సజ్జావారిపాలెం గ్రామానికి చెందిన ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పులివర్తి వెంకటేశ్వరరావు మరణించారని, ఆయన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలంటూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. గురువారం మృతుడు వెంకటేశ్వరరావు మృత దేహాన్ని సిఐటియు, వివిధ ప్రజా సంఘాలు, వైకాపా నేతలు సందర్శించారు. మణిలాల్ మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫీల్డు అసిస్టెంట్ వెంకటేశ్వరరావును 6 నెలల క్రితం అకారణంగా తొలగించారని ఆరోపించారు. కోర్టును ఆశ్రయించగా తనకు అనుకూలంగా వచ్చిన ఉత్తర్వులతో ఎంపీడీఓ, ఉపాధి హామీ పథకం అధికారుల ను సంప్రదించగా ఎలా ఉద్యోగం చేస్తావో చూస్తామని బెదిరించటంతో మనస్థాపానికి గురై మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉద్యోగం ఇవ్వాలని లేనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కెవి లక్ష్మణరావు, వైకాపా నాయకులు ఇంకొల్లు రామకృష్ణ, ఎన్. కోటేశ్వరరావు, ఇతర ఫీల్డు అసిస్టెంట్లు గోవతోటి తిరుపతిరావు, బొల్లెద్దు కోటేశ్వరరావు, కర్రా నాగరాజకుమారి, జాలాది బుజ్జి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# అల్లుడి అన్నపై దాడి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పాండురంగపురం రోడ్డులోని రజక పేట 24వ వార్డు ఇంటూరి వెంకట్రావు 42 పై దాడి చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో వాదన ఆడుకున్నానంతరం రెస్టారెంట్లో కార్మికుడిగా పనిచేస్తున్న వెంకట్రావు విధులకు వెళుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా తమ్ముడి మామ కొండపాటూరి శ్రీనివాసరావు క్యాట్ బాల్ సాయంతో రాయితో తలపై గాయం చేశాడు. వెంకట్రావు రక్తస్రావంతో కింద పడిపోగా కొండపాటూరి శ్రీనివాసరావు, ఆయన కుమార్తె సౌజన్య ఒక్కసారిగా మీద పడి విచక్షణారహితంగా దాడి చేశారని సమీప బంధువులు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించగా వైద్య బృందం ప్రథమ చికిత్స అందించారు. ఏరియా వైద్యశాల ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ నందు గాయపరిచిన వారిపై ఫిర్యాదు ఇచ్చారు వెంకటరావు. కుడి చేయి మణికట్టు ఎక్స్రే తీపించగా ఎముక పక్కకు తొలగిందని ఆర్థోపెటిక్ డాక్టర్ విజయ్ కుమార్ సింథటిక్ బ్యాండ్ కు సిఫార్సు చేశారు.

## చెత్త తరలింపునకు అద్దె లారీలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ప్రతిరోజు సేకరించే సుమారు 40 టన్నుల తడి, పొడి చెత్త గురువారం నుండి గుంటూరు నందు గల జిందాల్ పవర్ ప్లాంట్ కు పురపాలక సంఘం ద్వారా అద్దె ప్రాతిపదికన 2 టిప్పర్ లారీ ల ద్వారా తరలించడం జరుగుతుందని మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి అన్నారు. ఇకపై జమ్ములపాలెం రోడ్డు లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ నందు ఎటువంటి చెత్త నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తరలించబడుతుందన్నారు.

## తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదానం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని తల్లి వెంకటరమణ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని సాయిబాబా మందిరం వద్ద యాచకులకు రాగి జావా, పండ్లు, బిస్కెట్స్ వితరణ చేశారు. అనంతరం పట్టణంలోని సోమేశ్వర స్వామి ఆలయంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించి తల్లి జ్ఞాపకార్థం ప్లాస్టిక్ డబ్బాలను అందించారు.

## ఉచిత పశు వైద్యశిబిరం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించ డంతోపాటు నివారణ మందులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి వేణుగోపాల్ పాల్గొన్నారు. రైతులకు పశువుల పెంపకం దూడలు పెంపకం లో మెలకువలు సూచనలు తగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో బాపట్ల ఏడిటి శంకర్రావు, పిట్టలవానిపాలెం మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ఎం వనజాలక్ష్మి, డాక్టర్ కిరణ్, డాక్టర్ కె తిరుమలతేజ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజీ చూపిన బాటలో నడుద్దాం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి, అధ్యాపకులు గాంధీ జీవిత విశేషాలు సేవ ఆయన అనుసరించిన అహింస పద్ధతుల గురించి వివరించడం జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్. సావిత్రి మాట్లాడుతూ గాంధీజీ చూపించిన బాటలో నేడు ప్రపంచ మంతా నడుస్తుండడం భారతీయులుగా మనకు గర్వ కారణం అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలేజీలోగాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని భాగ్యనగర్‌లో దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) ఒంగోలులో డిసెంబర్ 2024లో నిర్వహించిన డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. బి. హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. కళ్యాణి విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 231 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 213 మంది విద్యార్థులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 92.20 శాతంగా నమోదైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. బి.హరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. అధిక ఉత్తీర్ణత శాతం కళాశాల అధ్యాపకుల నిబద్ధతను, విద్యార్థుల శ్రమను ప్రతిబింబిస్తుందన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మరింత పరిశీలనతో కొనసాగించి, మెరుగైన భవిష్యత్తును సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. కల్యాణి మాట్లాడుతూ పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన పరీక్షల నియంత్రణ అధికారి డా. ఎన్.మంజులా భారతి మరియు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి వై.సుష్మా కృషిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. కుసుమ కుమారి, అధ్యాపక బృంద సభ్యులు పి. యామిని అమ్మాజీ, డాక్టర్ కె. కేజియా, యు. సరళ, బి. శ్రావణి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు స్మశాన స్థలం కేటాయించాలి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పోతవరం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ సభ జరిగింది. సమస్యను మా దృష్టికి తీసుకొస్తే వారి వారి శాఖల పరిధిలో ఉన్నటువంటి సమస్యను పరిష్కరిస్తా మని, మండల ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తామని, ఆయన హామీ ఇచ్చారు. ఏఎస్‌ఏ రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సమస్యలను న్యాయబద్ధమైన సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చే సమస్యను సున్నితంగా పరిశీలించి దళితులకు అండగా నిలుస్తామని ఎస్సీ, ఎస్టీ దాడులను ప్రభుత్వం ఇచ్చిన జీవోని తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నిపూడి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఈ గ్రామంలో మనిషి చనిపోతే కనీస స్మశాన స్థలం లేక ఇబ్బందులు గురవుతున్నారనినిరసన వ్యక్తం చేశారు. ఆ గ్రామాన్ని సందర్శించి స్మశాన స్థలాన్ని పరిశీలించి ఆక్రమ దారులపై చట్టపరమైన చర్య తీసుకొని ప్రభుత్వం ఇచ్చే జీవో నెంబర్ 1231 అమలు చేస్తానని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ఫోన్ హామీ ఇవ్వడంతో దళితులు దళిత సంఘాల నాయకులు ఆందోళన విరమించారు. ఈ



కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, మాదిగ మహానాడు ప్రకాశం జిల్లా ఇంచార్జ్ గట్టుపల్లి ప్రసాదు,లైన్ మాన్ .శ్రీనివాస్, ఏఎస్‌డబ్ల్యూ ఆఫీస్ సిసి ప్రతాప్ రెడ్డి, పోతవరం మాజీ సర్పంచ్ కోట నాగేంద్రం, విద్యా శాఖ నుండి అంజయ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, పోతవరం గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే వి పాలెం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగానే 950 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ,15 దూడలకు మరియు 100 గేదెలకు నట్టల నివారణ మందులు ఆ గ్రామ సర్పంచ్ బక్క శ్రీనివాస రావు, గ్రామ ఎంపిటిసి వేమ అశ్విని సురేష్, గ్రామ నాయకులు గోరంట్ల ప్రసాద్ గార్ల చే అందించడం జరిగింది. 8 చూడి పరీక్షలు 4 ఎద ఇంజెక్షన్లు మరియు 30 ఎదకు రాని పశువులకు వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక పల్లామల్లి పశు వైద్యాధికారి డాక్టర్ టి. మనురూప్, కే వి పాలెం గ్రామం సచివాలయం పశు సంవర్థక అసిస్టెంట్ రామకృష్ణ, గొనుగుంట, మంచికలపాడు, గడిపత్రివారిపాలెం, ఇలపావులూరు గ్రామాల సచివాల యం పశు సంవర్థక అసిస్టెంట్స్, టి.గుడిపాడు గ్రామీణ పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.రేపు గాడిపత్రి వారి పాలెంలో ఆరోగ్య శిబిరం వున్నందున ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

## జిల్లా స్థాయి ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో సత్తాచాటిన నారాయణ విద్యార్థులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక భాగ్యనగర్‌లోని నారాయణ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన ఎన్ఎపియస్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో విజయఢంకా మోగించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ వేదవతి, ప్రిన్సిపాల్ నిరూప్, ఎడి ఆంజనేయులు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నారాయణ కరిక్యులమ్ పోటీ పరీక్షలకు సైతం తట్టుకుని నిలబడే విధానాన్ని పాటిస్తూ, వారి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పథకాలు, సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి** నడవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందచేయడానికే రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సేవలను ప్రారంభిస్తున్నట్లు మంత్రి చెప్పారు. నేడు ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్ ఉందని, దీని ద్వారా ప్రభుత్వ సేవలను సులభంగా పొందవచ్చ న్నారు. మేయర్ మాట్లాడుతూ మహాత్ముని స్ఫూర్తితో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అహింసే ఆయుధంగా పోరాడిన గాంధీజీని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, ఏ.ఎస్.పీ. అశోక్ బాబు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ పసన్న, డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం నుండి కనిగిరి వెళ్ళుటకు సాయంత్రం 4.15 నుండి గం 4.30 నిమిషాల మధ్య బస్సు ఏర్పాటు చేయాలని ప్రజలు, పలువురు ఉద్యోగులు ఆర్టీసీ వారిని కోరుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు కనిగిరి వెళ్లడానికి బస్సు లేనందున ప్రయాణికులు ఉద్యోగులు ఆటోలను ఆశ్రయించాలసి వస్తున్నది. ప్రతిరోజూ సాయంత్రం సిఎస్‌పురం నుండి కనిగిరి వెళ్ళడానికి సుమారు 30మంది ప్రయాణికులు వేచిఉంటారని అంతే కాకుండా ఆటోనందు సుమారు 15మంది ప్రయాణికులను ఎక్కించడంతో కనిగిరి గమ్యస్థానాలకు చేరడానికి భయంతో బిక్కుబిక్కు మంటూ ప్రయాణించవలసి వస్తున్నది. గతంలో ఆర్టీసీవారు 4.30 గంటలకు ఉన్న బస్సును రద్దుచేసినట్లు ప్రజలకు ఉద్యోగులకు ఇబ్బంది కరంగా ఉన్నట్లు పలువురు ఆర్టీసీవారికి పలుమార్లు విన్నవించినట్లు అదేవిధంగా ఇటీవల పలుమార్లు మండల సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా స్పందన లేదని ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రజల ఇబ్బందులను గమనించి వెంటనే సాయంత్రం 4.30 గంటలకు బస్సు ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వెంకటసుబ్బయ్యకు ఎమ్మెల్యే బిఎన్ ఘన నివాళి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బొడ్డువారిపాలెం అంబేద్కర్ నగర్ నందు గురువారం జరిగిన సంస్కరణ కార్యక్రమంలో నూతలపాటి వెంకటసుబ్బయ్యకు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.దానం సతీమణి, బి.సరోజిని తదితరులు ఘన నివాళులర్పించారు. వెంకట సుబ్బయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డువారిపాలెం మాజీ ఉపసర్పంచి, టిడిపి నాయకులు రావుల సుబ్బారావు, సంఘ నాయకులు తెలగా తోటి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు. వెంకటసుబ్బయ్య సతీమణి రామలింగమ్మ, కుమారులు శంకర్, మల్లికార్జున, కుమార్తె హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ హార్ట్ స్పెషలిస్ట్ రమాదేవి, కుమార్తె విజయకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పేదలకు అన్నదానం

కనిగిరి, మేజర్‌న్యూస్: కావూరి దయానందం వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో దయానందం సతీమణి షకీలా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు అన్నదానాన్ని అందించారు. ఈ సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు మాట్లాడుతూ దయానందం(ఏపీఎం) హనుమంతుని పాడులో తను సేవలను అందిస్తూ అకాల మరణం పొందినందుకు చింతిస్తున్నామని, వారి సేవలను కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారి సతీమణి పేదలకు భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దయానందం సతీమణి షకీలా, కనిగిరి డిపో అసిస్టెంట్ మేనేజర్ సిజెఎస్ రాణి, స్నేహ హస్తం సభ్యులు వెంకటేశ్వర్లు, బేబీ రాజ్, నారాయణ, భాస్కర్, కాసిం, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గ్రామ అంబేద్కర్ కాలనిలో బల్లికురవ నందినికి 40,000 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి ఇంటికి వెళ్లి సంతనూతలపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బి. ఎన్.విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, గొల్లపూడి సుబ్బారావు, తాతినేని రాము, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 387 to 389/2024-25, Dt. 30-01-2025**

| | | 387 to 388 / 2024-25 | 389 / 2024-25 |
|---|---|---|---|
| 1. | Number of Works | 2 | 1 |
| 2. | Total value of works | Rs. 50.00 Lakhs | Rs. 25.00 Lakhs |
| 3. | Download Start Time | 31.01.2025 @4.00 PM | 31.01.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 04.02.2025 @ 4.00 PM | 07.02.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

కనిగిరి, మేజర్‌న్యూస్: భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సంధర్భంగా పోలీస్టేషన్ సమీపంలోని విగ్రహానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింసా మార్గం ద్వారా సమాజ హితాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, షేక్ అహ్మద్, కె.మారుతీ కుమార్, కె.నాగ ప్రసాద్, ఎస్.విజయభాస్కర్ రెడ్డి, వివిఆర్ మనోహరరావు, కె.సురేష్, ఐవి నారాయణ, మానం సుబ్బయ్య, వాజిదా, తులసి, అరుణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.సీనియర్ లెక్చరర్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ కళాశాల అకాడమిక్ యాన్యువల్ రిపోర్ట్ ను వివరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యా యులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# గాంధీజీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

దర్శి, మేజర్‌న్యూస్: గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాన్నారు. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారు. భారతదేశంపై చెరగని ముద్ర వేశారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేద్దామని డాక్టర్ లక్ష్మి కోరారు.



# జాతిపిత గాంధీకి ఘన నివాళి: పువ్వాడి

పామూరు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు నివాళులర్పించారు. తెలుగు యువత పట్టణ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సిఎస్ పురం రోడ్డు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ మహాత్ముని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు కొండిశెట్టి రమణయ్య,పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్.గౌస్ బాషా, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు పందిటి హరీష్, మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు, జనసేన జిల్లా కార్యదర్శి ఎలమందల రహహీముల్లా, యిర్రి కోటిరెడ్డి, బత్తుల సత్యం, డివి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ వెంకటలక్ష్మికి సన్మానం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకలకు బాపట్ల జిల్లా నుంచి వెళ్లి వచ్చిన కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి కి ఆర్యవైశ్య సంఘ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు లక్ష్మీ నరసింహారావు, వెంకటేశ్వర్లు ,కొమ్మూరి మురళీ క్రిష్ణ మూర్తి ,బొమ్మిశెట్టి హనుమంత రాజు ,నంది పాటి శివ నాగ మల్లేశ్వరరావు,కొమ్మూరి రవికుమర్,డోగుపర్తి వేణు, బొమ్మిశెట్టి సుబ్రహమణ్యం, కొత్త ఆంజనేయులు,ఆర్య వైశ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు ఒకటిన అందించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును ప్రతి లబ్ధిదారుడికి అందజేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటో తారీఖున శనివారం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది ఎటువంటి అవినీతికి మరియు ఆరోపణలకు పాల్పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలన్నారు. ఒకటవ తేదీన ఐ వి ఆర్ ఎస్ ద్వారా పెన్షన్ దారులకు ఫోన్ చేయడం జరుగుతుందన్నారు. ఐ వి ఆర్ యస్ ఫోన్ కాల్స్ లో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని, సిబ్బంది ప్రవర్తన సరిగా లేదని, ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేయలేదనే సమాధానాలు రాకుండా సిబ్బంది జాగ్రత్త పడాలన్నారు. నియమితులైన మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు పింఛన్ సవ్యంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

## డిఎస్పీ సాయి ఈశ్వర్‌యస్వంత్

కనిగిరి, మేజర్‌న్యూస్: గంజాయి విక్రయాలు జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి డిఎస్పీ టి.సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు. కనిగిరి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి వారి వద్ద 340 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. స్థానిక పోలీస్టేషన్ లో గురువారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి పట్టణంలో అక్రమంగా గంజాయి అమ్ముచున్నారని సమాచారం మేరకు కనిగిరి సీఐ, పీసిపల్లి ఎస్సై వారి సిబ్బందితో మంచినీటి దొరువు దగ్గర గల బ్రహ్మంగారి గుడి సమీపంలో నాగులూరి అంకబాబు, నాగులూరి వెంకటేశ్వర్లు అక్రమంగా గంజాయిని పొదిలి పట్టణానికి చెందిన రమేష్, సాయిల వద్ద కొనుగోలు చేసి వాటిని చిన్నచిన్న ప్యాకెట్లు చేసి కనిగిరి పట్టణంలో నందు ఒక్కొక్క ప్యాకెట్ 150 రూపాయలు వంతున అమ్ముతున్నారు. గురువారం పొదిలి లో రమేష్, సాయి వద్ద సుమారు 350 గ్రాముల పరిమాణం ఉన్న గంజాయి కొనుగోలు చేసి వాటిని ప్లాస్టిక్ కవర్లలో వేసుకొని, దొరువు దగ్గర గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసుకుంటుండగా సీఐ, ఎస్సైలు సిబ్బందితో దాడి చేసి అదుపులోనికి తీసుకొని, వారి వద్ద సుమారు 340 గ్రాముల గంజాయి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా ఇద్దరు ముద్దాయిలు రమేష్, సాయి పరారీలో ఉన్నట్లు చెప్పారు .త్వరలో వారిని పట్టుకొని విచారించి అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపడం జరుగుతుందన్నారు. ఈ కేసులో ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో అక్రమంగా గంజాయిని తీసుకొని వచ్చి కనిగిరి ప్రాంతంలో అమ్ముతున్నట్లు డిఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కనిగిరి సబ్ డివిజన్‌లో ఎవరైనా గంజాయి అమ్మినా, సప్లయి చేసినా మరియు వినియోగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహనా కలిగి ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్, డిజిటల్ అరెస్టులు, మెసేజస్, వాట్సప్ లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వివరాలు తెలియజేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహనా కలిగివుండాలని, ఆటోల లో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించు కోరాదని, కట్టెల లోడ్లు, పొగాకు లోడ్లుతో వెళ్ళే ట్రాక్టర్ డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లో సైడ్ డోర్లు ఓపెన్ చెయ్యడం కాని, కూలీలని ఎక్కించడం కాని చేయరాదన్నారు. మోటారుసైకిల్ నడిపే వారు తప్పని సరిగా హెల్మెట్‌లు ధరించాలని, మొబైల్ డ్రైవింగ్ మరియు మధ్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, పి.సి.పల్లి ఎస్సై జి.కోటయ్య, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.



# నేడు దర్శిలో గొట్టిపాటి లక్ష్మి పర్యటన

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం పర్యటించానున్నారు. 10.00 గంటలకు దర్శి పట్టణం, ఆర్ అండ్ బి బంగ్లా నందు విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు ఎవరికి ఏ పరికరం అవసరమో గుర్తింపు ఎంపిక కార్యక్రమంలో పాల్గొంటారు. 11గంటలకు కురిచేడు టౌన్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 12 గంటలకు దర్శి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొం టారు. 7.30కి దర్శి పట్ట ణం, కురిచేడు రోడ్ లోని పి.టి.ఎస్ కళ్యాణ మండపంలో దర్శిలోని ప్రముఖ ఆర్.ఎం.పి డాక్టర్ దమ్ము బాలయ్యకుమారుని వివాహ వేడుకలో పాల్గొంటారని కార్యాలయం మేనేజర్ ఎస్.వి.రామయ్య తెలిపారు.



# విభిన్న ప్రతిభావంతులకు సహాయ పరికరాల పంపిణీ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణలో బి.పి.ఎల్ తరగతికి చెందిన దివ్యాంగుల అలింకో సంస్థ ద్వారా ప్రకాశం జిల్లా పరిపాలన యంత్రాంగం సహకారంతో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో దివ్యాంగులకు, విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు ఉపకరణాలు సహాయక పరికరాలు ఉచిత పంపిణీ కొరకు గుర్తిపు శిబిరం (అస్సె స్మెంట్ క్యాప్) ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నందు అలింకో సంస్థ ఎ.డి.ఐ.పి పథకం ద్వారా విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు చేతి కర్రలు, చంక కర్రలు, విల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, మూడుచక్రాల సైకిళ్లు, కృత్రిమ అవయవములు మొదలగు వివిద ఉపకరణాలు, సహాయ పరికరములు వారి వారి అర్హతల మేరకు గుర్తింపు చేయబడునని తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్ 80శాతం శారీరక వికలాంగత్వం కలిగిన విభిన్న ప్రతిభావంతులు మాత్రమే అర్హులు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు శిబిరంకు ఒరిజినల్ కాపీలతో పాటు జిరాక్స్ కాపీలతో సహా తీసుకురావాలి. సదరం వైద్య ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము, యూనిక్ డిజైబుల్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, తప్పనిసరిగా వారియొక్క ఫోన్ నెంబర్ తీసుకు రావలెనని కోరారు. విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు ఎవరికి ఏ పరికరం అవసరమో గుర్తిపు ఎంపిక చేయటం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని, ఈ శిబిరంలో అప్పటికి అప్పుడు ఉపకరణాలు సహాయక పరికరములు అందచేయబడునని తెలిపారు.

# వేమూరు గ్రామ వైసీపీ అధ్యక్షునిగా సురేష్

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వైసిపి గ్రామ కమిటీ నియామకంలో భాగంగా నియోజకవర్గ కేంద్రం వేమూరు గ్రామ కమిటీ అధ్యక్షునిగా గుమ్మడి సురేష్ ఎంపికయ్యారు.గురువారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు గుమ్మడి సురేష్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పదవులు పొందిన పార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు దాది సుబ్బారావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కోగంటి లవకుమార్,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు,దున్న మేరీస్ బాబు,లంక శీను,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి అద్భుతంగా నిర్వహించాలి: గూడూరి ఏరిక్షన్‌బాబు



## భక్తులకు అసౌకర్యం కలిగితే సహించం: సబ్ కలెక్టర్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో స్వయంభూ వెలసి ప్రపంచంలో ఏ శివాలయానికి వెళ్ళినా త్రిపురాంతకం దేవస్థానం మంత్రం (నమస్తే అస్తు భగవన్ విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ త్రిపురాన్తకాయ త్రికాగ్నికాలాయ కాలాగ్నిరుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవయ నమః) అనే మంత్రాన్ని ఉచ్చరించాల్సిందే.ఆ ఆలయంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 2వ తారీకు వరకు మహాశివరాత్రి కార్యక్రమాలు జరుగుతాయి. ప్రధానమైన పండుగ మహాశివ రాత్రి ఫిబ్రవరి 26ను పురస్కరించుకొని ఆలయాల కార్యానిర్వాహణ అధికారి డి.రమణ కుమారి నేతృత్వంలో మండల తహశీల్దార్ జి.శ్రీనివాస్ అధ్యక్షతన మొదటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకటత్రివినాగ్.యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఎక్కడ లోటు పాట్లు లేకుండా ప్రజలకు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. మొదటగా హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి డివిజనల్ మెడికల్ హెల్త్ ఆపీసర్ డా.శ్రీనివాస రావు మాట్లాడుతూ దేవస్థానం కొంత మెడికల్ ఇస్తుంది కొన్ని హాస్పిటల్ తరుపున ఏర్పాటు చేసుకొని 9 చోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు.108 రెండు అందుబాటులో ఉంటాయని తెలుపుగా సబ్ కలెక్టర్ 108, 104 మొత్తం నాలుగు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రచారం అనేది తప్పని సరిగా ఉండాలి దీనిపై దేవాదాయ శాఖా ఈఓ ద్రుష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గతంలో జరిగిన విషయాలు మనకొద్దు. ఈ సంవత్సరం మహా శివరాత్రి ఘనంగా నిర్వహించాలని ఎక్కడ భక్తులకు అసౌకర్యం కలిగిన ప్రభుత్వం పూరుకాదని అన్నారు. ఈలోపు కాని లేదా శివరాత్రి రోజున కాని సాగర్ కాలువ బ్రిడ్జికి శంకుస్థాపన చేసేందుకు మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తదితర మంత్రులు వస్తారని ఆ బ్రిడ్జి సమస్య పోతే ట్రాపిక్ సమస్య ఉండదని అన్నారు.ఈఓ రమణ కుమారి మాట్లాడుతూ ఇంత పెద్ద పండుగకు అధికారులంత సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, వైపాలెం టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు,ఎంఆర్ఓ శ్రీనివాస్, ఎంపిపి గొట్టిముక్కల రిబ్కా ప్రసాద్,స్థానిక సిఐ జి.అసాన్,ఎస్ఐ శివ బసవ రాజు,దేవాదాయ శాఖా సూపర్డెంట్ శ్రీధర్ రెడ్డి,ఈఓ రమణ కుమారి,డిసి అధ్యక్షులు దేవినేని చలమయ్య,మండల పార్టీ అధ్యక్షుడు మేకల వలరాజు, పార్లమెంట్ అధ్యక్షులు ఆళ్ళ నాసర్ రెడ్డి, తెదేపా నాయకులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.తదుపరి సమావేశం వచ్చే నెల 11 నిర్వహించాలని ఈ లోపు అధికారులకు చెప్పిన పనులన్నీ పూర్తి చెయ్యాలని ఎరిక్షన్ బాబు ఆదేశించారు.

# కిట్స్ విద్యార్థులకు నిపుణుల ఉపన్యాసం




మార్కాపురం, మేజర్ న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రసిద్ధ సైకాలజీ, మెమరీ ట్రైనర్ అభిషేక్ సింగంసెట్టి నిపుణుల ఉపన్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విజయ సాధన మార్గం, సమయ నిర్వహణ, భయాన్ని జయించడం, మెమరీ పవర్ మెరుగుపరచుకోవడం, పరీక్షలపై అవగాహన, సాంకేతిక నైపుణ్యాలు, లక్ష్య సాధన తీరులు వంటి అనేక ముఖ్యమైన అంశాలపై మార్గదర్శనం అందించారు. భయాన్ని అధిగమించ డం పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించే మెళుకువలు నేర్పించారు. మెమరీ శక్తిని పెంపొందించుకోవడం స్మరణశక్తిని పెంచుకునే పద్ధతులు, మైండ్ మ్యాపింగ్, అసోసియేషన్ టెక్నిక్స్ గురించి వివరించారు. తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం సాంకేతిక, ప్రాక్టికల్ స్కిల్స్‌ను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి మాట్లాడుతూ, కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో విద్యార్థుల విద్యా అభివృద్ధికి అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి వివరించారు. కళాశాలలో ఆధునిక ల్యాబ్‌లు, వృత్తిపరమైన ఫ్యాకల్టీ, సమర్థవంతమైన లైబ్రరీ, డిజిటల్ లెర్నింగ్ రిసోర్సెస్, ఇంటర్న్‌షిప్, ప్లేస్మెంట్ అవకాశాలు, స్పోర్ట్స్, కల్చరల్ యాక్టివిటీస్ వంటి అనేక వనరులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, నిపుణుని సూచనలు అందుకున్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.



## దొంగతనంగా కంటైనర్లో తరలిస్తున్న కారులు పట్టుకున్న పోలీసులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: హైదరాబాదు నుంచి దొంగతనంగా కారులు అపహరించి చెన్నైకు తరలిస్తుండగా పోలీసులు జరుగుమల్లి మండలం కే.బిట్రగుంట హైవే సమీపంలో పెట్రోల్ బంకు వద్ద పోలీసులు దొంగతనంగా తరలిస్తున్న కంటైనర్ను పట్టుకోగా వాటిలో మూడు కారులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు కంటైన డ్రైవర్ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. అసలు ఈ కార్లు ఎక్కడ నుంచి ఎవరి వద్ద నుంచి అపరించారో ఎక్కడికి తరలిస్తున్నారు. పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది. ఈ విషయంపై సింగరాయకొండ సిఐ చావ హజరయ్యా, ఎస్సై బి.మహేంద్ర ప్రత్యేక నిఘాతో విచారిస్తున్నట్లు సమాచారం.

# సేవే లక్ష్యంగా నిరంతర వైద్యశిబిరాలు: ఎమ్మెల్యే ఉగ్ర





## – అయిదుగురికి వీల్‌ఛైర్లు పంపిణీ –

కనిగిరి, మేజర్‌న్యూస్: సేవే లక్ష్యంగా నిరంతర వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఆలింకో, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ సహకారంతో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దివ్యంగులు, వయో వృద్ధులకు అవసరమైన ఉపకరణాల కోసం గురువారం గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయార్థం క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారికి ఓ నెలలో ఉచితంగా ట్రై సైకిల్స్, వీల్ ఛైర్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్, చేతి కర్రలు, సంక కర్రలు తదితర ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడి భరోసా కల్పించారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లుచేశారు. శిబిరంలో దివ్యాంగులు, వికలాంగులు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సుమారు 600మంది పాల్గొనగా అర్హులు అయిన వారిని గుర్తించి నెల రోజుల తరువాత ఉచితంగా ఉపకరణాలు అందజేయనున్నారు. దివ్యాంగులకు భోజన వసతి కల్పించారు. అత్యవసరంగా 5 మందికి వీల్ ఛైర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వయోవృద్ధులు సహాయ సంస్థ మేనేజర్ జీ అర్చన, సిబ్బంది, మానవత సంస్థ సోమిశెట్టి శ్రీనివాసులు,ఆలింకో ప్రతినిధులు, టీడీపి నాయకులు షేక్ జంషేర్ అహ్మద్,దొరసాని, రెహ్మాన్,కరిముల్లా, తులసి, పార్వతి, అమ్ములు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేస్‌లో జేఎన్టీయూకే అంతర కళాశాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిబ్రవరి ఒకటవ, రెండవ తేదీలలో జేఎన్టీయూకే అంతర కళాశాలల బాల్ బాడ్మింటన్ పోటీలు పురుషులకు, మహిళలకు నిర్వహించబడతాయని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ తెలియజేశారు. ఈ పోటీలకు జేఎన్టీయూకే పరిధిలోని వివిధ కళాశాల జట్లుకు సంబంధించి పురుషులు జట్లు 17 మహిళల జట్లు 10 పాల్గొననున్నాయి. దీనికి సంబంధించి గాను దాదాపుగా 300 మంది క్రీడాకారులు పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ క్రీడాకారులకు ఉచిత భోజన వసతి, రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ పోటీలకు జేఎన్టీయూ నుండి సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ జి.శ్యామ్ అంతర కళాశాలల సెక్రటరీ డాక్టర్ జి.పి.రాజు ఆధ్వర్యంలో యూనివర్సిటీ జట్టును సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఐ.మధుసూదన రావు మాట్లాడుతూ ఈ జెఎన్టియుకే అంతర కళాశాలల బాల్ బాడ్మింటన్ పోటీలు జరుగుటకు అన్ని రకాలుగా క్రీడా ప్రాంగణాన్ని, మైదానాన్ని సర్వం సిద్ధం చేశామని తెలియజేశారు.

# రైల్వేస్టేషన్ ఎదుట బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నుండి పోరుమామిళ్ల కు గిద్దలూరు నుండి నంద్యాలకు వెళ్లడానికి రావడానికి గిద్దలూరు రైల్వే స్టేషన్ ముందు నిలబడి బస్సు ఎక్కాలి బస్సు దిగాలి అలాగే రైల్వేస్టేషన్ బస్టాండ్ ఒకే దగ్గర ఉన్నాయి. కాబట్టి రైలు వచ్చినప్పుడు దాదాపు 500 మంది పైగా గిద్దలూరు రైల్వేస్టేషన్లో దిగడం జరుగుతుంది. అదేవిధంగా రైలు ఎక్కడానికి కూడా వేలాది జనాభా గిద్దలూరు రైల్వే స్టేషన్ చేరుకుంటారు. బస్సు వచ్చినప్పుడు ఎక్కటానికి స్థలం లేక ఒక సైడ్ రోడ్డు మీద బస్సు నిలబెడితే నిలపెడతాడు లేదు అంటే నిలబెట్టకుండా వెళ్లిపోవడం కూడా జరుగుతుంది ప్యాసింజర్ చాలా ఇబ్బంది పడ్డ రోజులు చాలా ఉన్నాయి ఈ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తప్పకుండా మన మునిసిపల్ కమిషనర్, తహసీల్దారు, ఎమ్మెల్యే ఇతరత్రా లోకల్ నాయకులు అందరూ మంచి ఉద్దేశంతో మంచి మనసుతో ఆలోచించి రాబోవు ఎండల కాలానికి నిలబడడానికి కూడా అవకాశం లేదు కాబట్టి ప్యాసింజర్లకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ ఏర్పాటు చేయడం, అలాగే మలమూత్రాలు పోసుకోవడానికి కూడా ఈ ప్రాంతంలో మరుగు దొడ్లు కూడా లేవు కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తారని దీర్ఘంగా ఆలోచించి బస్టాండ్ ఏర్పాటుచేయాలని కోరారు. గుమ్మా రాముడు గిద్దలూరు అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ రూరల్ మండల అధ్యక్షుడు కాకునూరి తిరుపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి నున్న వీర చక్రం, బిజేపి నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ కీలకపాత్ర

చీరలు, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ తన జీవితములో ఆచరించిన సత్యము, అహింస, చేనేత వస్త్రధారణ, సిద్ధాంతాలను నేటి యువత ఆచరించాలని విఆర్ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ అన్నారు. యలమంచిలి గ్రూప్ ఆఫ్ డెవలప్మెంట్ పౌండేషన్‌చే



నడుపబడుచున్న విఆర్ఎస్ వైఆర్ఎన్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి సత్యనారాయణ, కళాశాల స్టూడెంట్ వెల్ఫేర్ జనరల్ మేనేజర్ పి.దానయ్యలు మాట్లాడుతూ మహాత్మాగాంధీ అనుసరించిన, ఆచరణ సాధ్యమైన ఇతరులను గౌరవించడం, సమానత్వము, సమాజ సేవ, సత్యమును పలుకుట ద్వారా జీవితంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతో యలమంచిలి గ్రూప్ ఆఫ్ కాలేజీలు నడపబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం రూ.11,440 కోట్లు మంజూరుపై హర్షం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం 11,440 కోట్ల రూపాయలను మంజూరు చేసిన ప్రధాని నరేంద్రమోదీకి కేంద్ర ఆర్థిక నిర్మల సీతారామన్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున ఎర్రగొండపాలెం పట్టణ ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ పెద్ద దోర్నాల మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత ఆరోగ్య పశు వైద్యశిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటి పాడు తూమాడు గ్రామాలలో గురువారం జరుగుమల్లి పశువైద్యాధికారి జె.శ్రావణి ఆధ్వర్యంలో ఆరోగ్య పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరంలో 95 పశుపోషకులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు కూడా ఇవ్వడం జరిగింది అన్నారు ప్రధానంగా దూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మం దులు తాగించడం జరిగిందని ఆమె సందర్భంగా తెలి పారు. అయితే జీవాలకు రోగాలు సంభవిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ఎప్పుడు విధి సమయంలో అందుబాటులో ఉంటానని పశుపోషకులకు వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని మరోసారి గుర్తు చేశారు. వెటర్నరీ సంచాలకులు అందుబాటులో ఉంటా రని జీవాల రోగాలు వ్యాపిస్తే వెంటనే తెలియపరచాల న్నారు.

## బాపూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖా గ్రంథాలయంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య హాజరై బాపూ చిత్ర పటానికి పూల మాల గావించి మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు, రామిరెడ్డి, విశ్రాంత అధ్యాపకులు సుబ్బారెడ్డి, సయ్యద్ ఖాజా, పాఠకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### మండల్ పరిషత్ కార్యాలయంలో ....



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు గురువారం నిజాంపట్నం మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బందితో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా పోలేరమ్మ, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ, ఏపీవో జయచంద్ర కుమార్, సచివాలయ సిబ్బంది లోకేష్, రమేష్, హరీష్, మరియు సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకపై ఎస్సై ఆర్.స్వామి శ్రీనివాస్ ఉక్కుపాదం



పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండలంలో జరుగు తున్న అక్రమ ఇసుక రవాణా పై ఎస్సై స్వామి శ్రీనివాస్ అప్రమత్తంగా వ్యవహరిం చారు. కొన్ని రోజుల నుండి గుట్టు చప్పుడు కాకుండా రాత్రులు పగలు తేడా లేకుం డా చెరుకుపల్లి నుంచి అక్రమంగా ఇసుకను ఇసుకాసురులు నియోజకవర్గాలు దాటిస్తున్నారనే సమాచారంతో ఎస్సై స్వామి శ్రీనివాస్ అక్రమ ఇసుక కి కళ్లెం వేసారు. మండలంలో చెరుకుపల్లి నుండి తరులుతున్న 4 ట్రాక్టర్లను గ్రామ రెవెన్యూ అధికారి ప్రసన్న సమక్షంలో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.మండలం లో ఎవరైనా అక్రమ ఇసుక చౌరబాట్లకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాడు.

# గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులను సమన్వ యం చేసుకుని గ్రామాల అభివృద్ధికి ప్రజాసమస్యల పరిష్కా రానికి కృషిచేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడ మంచు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పం చాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సమస్యల గురించి ఎంపిపి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికా రులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయంల సిబ్బంది గ్రామాలలో ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరిం చడానికి కృషిచేయాలని అదేవిధంగా తాగునీటికి ఇబ్బం దు లు లేకుం డా చూడాలని గ్రామాల అభివృద్ధి ప్రజాస మస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వ ర్లు, ఎంపిడిఓ యం.రంగసుబ్బారాయుడు, అధికారు లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సరైన మందులను అందించే బాధ్యత డీలర్స్‌దే



దర్శి, మేజర్‌న్యూస్: కృషి విజ్ఞాన కేంద్రంలో దేశి 2023-24 బ్యాచ్‌కు అభినందన కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మొదటగా ఉత్తీర్ణులైన డీలర్స్ అందర్నీఅభినందించారు. డీలర్స్ వారు నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞాన్ని వ్యాపారానికి జోడించి రైతులతో వ్యాపారం సాగించాలని సూచిచారు. డీలర్స్‌కు ఏదైనా సందేహాలు ఉంటే శాస్త్రవేత్తలను సంప్రదించిన తర్వాత మాత్రమే రైతులకు సరైన మందులను రికమెండ్ చేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డీలర్స్ తప్పనిసరిగా వారికి ఇచ్చిన లైసెన్స్‌ను అందరికీ కనిపించే విధంగా గోడకి అతికించుకోవాలని, వచ్చిన స్టాక్‌ను స్టాక్ బుక్ రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని, డీలర్స్ వ్యాపారంతో పాటుగా రైతులు నష్టపోకుండా చూసుకునే బాధ్యత వారిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమ అనంతరం ఉత్తీర్ణులైన దేశి డీలర్స్ లకు దేశి సర్టిఫికెట్స్ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.యస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్ వరప్రసాదరావు, జిల్లా డిఆర్సి, హెడ్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, దర్శి ఏవో దేశీ ఫెసిలిటేటర్, డీలర్స్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీ కార్యకర్తలు




అద్దంకి, మేజర్‌న్యూస్: అంగన్వాడీలో పనిచేస్తూ మరణించిన వారికి మట్టిఖర్చులకు రాష్ట్రప్రభుత్వం రూ.15 వేలు మంజూరు చేసేలా ఉత్తర్వులు ఇవ్వడం పట్ల తెలుగునాడు అంగన్వాడీట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం అనంతలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం కాకానిపాలెం లోని అంగన్వాడీ కేంద్రం వద్ద ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపేలా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ గత వైకాపా పాలనలో జీతాల కోసం, సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి రెవిన్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు, నిరసనలు చేపట్టినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే వీరంతా ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే అంగన్వాడీ సిబ్బంది మట్టిఖర్చులకు గాను రూ.15 వేలు చెల్లించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, లీల, పార్వతి, సుబ్బమ్మ, చంద్రమతి, శ్రీలక్ష్మి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ కుటుంబానికి డెల్టా సోల్జర్స్ గ్రూప్ ఆర్థిక సాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆర్మీలో పని చేస్తూ మృతి చెందిన గాలి శ్రీనివాసరావు కుటుంబ సహాయర్థం మన గ్రూప్ సభ్యుల ద్వారా కలెక్ట్ చేసిన లక్ష రూపాయల నగదును గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైనిక్ బోర్డు ఆఫీసర్,మృతి చెందిన గాలి శ్రీనివాసరావు సతీమణికి డబ్బులు అందచేయగా డెల్టా సోల్జర్స్ గ్రూప్ నుంచి వివిధ మండలాల నుంచి కార్యక్రమానికి విచ్చేసిన గ్రూప్ సభ్యులు ఆ మొత్తాన్ని గాలి శ్రీనివాసరావు కూతురుకు ఆ డబ్బులు పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ చేయాలని ఇవ్వడం జరిగింది. వారికుటుంబానికి అండగా నిలబడిన గ్రూప్ సభ్యులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కుటుంబ సభ్యులు ధన్యవాదాలుతెలిపారు.గాలి శ్రీనివాసరావు ఫ్యామిలీ కూడా గ్రూప్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలి పారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# రీసర్వేకు రైతులందరూ సహకరించండి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమం గురువారం నిర్వహించారు. రీ సర్వే కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. అనుభవదారులు, ప్రైవేట్, ప్రభుత్వ భూములు, భూసేకరణ భూములను గుర్తించి నమోదు చేయాలన్నారు. రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు పువ్వాడి చిన లక్ష్మయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), యూనిట్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, వీఆర్వో రమేష్, వెంకటస్వామి, దినేష్, సర్వేయర్లు పాల్గొన్నారు.

# మహిళ మెడలో బంగారు సరుడు అపహరణ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో బుధవారం ఓ మహిళ మెడలో నుంచి దొంగలు బంగారు సరుడు అపహరించి పరారయ్యారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు గ్రామానికి చెందిన రాజమ్మ బస్టాండ్ వద్ద ఉండగా ఆమె మెడ నుంచి బంగారు సరుడు తెంచుకొని పరారయ్యారు. బాధితురాలు ఇచ్చినా ఫిర్యాదు మేరకు ఎస్సై రవీంద్రారెడ్డి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

## పోలీసుల స్థలాలు పరిశీలన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సర్వే నంబర్ 25లోని 3.66 ఎకరాలు స్థలాన్ని గురువారం జిల్లా వెల్ఫేర్ ఆర్ఐ సీతారామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే అలాంటి వాటిని నోటీసులు ఇచ్చి ఖాళీ చేస్తామని, ఆ స్థలాల్లో పోలీస్ క్వార్టర్స్, పోలీస్ పెట్రోల్ బంకులు నిర్మించి అభివృద్ధిలోకి తీసుకొస్తామన్నారు. స్థానిక తహసిల్దార్ కు అర్జీలు ఇచ్చి పోలీస్ స్టేషన్ స్థలాల హద్దులు ఏర్పాటు చేయించాలని ఎస్ఐ లకు సూచించారు. దర్శి నియోజకవ ర్గంలోని ముండ్లమూరు, దర్శి, కురిచే డు, దొనకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న స్థలాలను పరిశీలించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్ ఐ సోమేపల్లి కోటేశ్వరరావు, ముండ్లమూ రు ఎస్సై వై.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమంలో అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన షేక్ పాతకమూరి ఖాసిం 11 వర్ధంతి సందర్భంగా దర్శి కురిచేడు రోడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు, మిఠాయిలు, 50 కేజీలు బియ్యము కందిపప్పు, నూనె, నిత్యావసర వస్తువులు ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పెద్ద కుమారుడు షేక్ ఖాసిం, షేక్ చిన్న ఖాసిం, ఆశ్రమ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుర్భాషలాడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మాజీఎమ్మెల్యే, ప్రస్తుత మాదిగ కార్పోరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పట్ల అసభ్యకరంగా దుర్భాషలాడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తెదేపా ఎస్సీ సెల్ నేతలు అద్దంకి సీఐ ఏ.సుబ్బరాజుకు గురువారం ఫిర్యాదు చేశారు. మహిళా ప్రతినిధిగా ఉన్న ఆమె పట్ల అనుచితంగా, నీచంగా నోటితో ఉచ్చరించలేని అసభ్య పదజాలంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడటం జరిగిందని, ఒక మహిళను దారుణంగా అవమానించిన మాజీ జడ్జి రామకృష్ణపై మహిళా రక్షణకు, విధ్యతకు ఎలాంటి కఠినమైన చర్యలు చట్టంలో ఉన్నాయో వాటి నన్నింటిని నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. పిర్యాదు చేసిన వారిలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు మందా ఆమోసు, తెదేపా నేత పూనూరి నరేంద్ర, స్వరాజ్ కుమార్ ఉన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కొనకనమిట్ల, మేజర్ న్యూస్:కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తమిమ్ అన్సరియా శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వివిధ దస్త్రాలను పరిశీలించారు.రెవిన్యు సదస్సు ,బంగారు బాల్యం పై కార్యక్రమంపై డిటి అరుణ ను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జిల పై వెంటనే స్పందించాలని డి.టికి ఆమె సూచించారు. సమయ పాలన పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖితో కార్యాలయ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. తనిఖీ సమయంలో తహసిల్దార్ అందుబాటులో లేరు.

## నూతన సినిమాకు క్లాప్ కొట్టి ఆవిష్కరించిన టిడిపి నాయకులు



పొదిలి , మేజర్‌న్యూస్:కుమారి ఆర్ట్స్ క్రియేషన్స్ పై నూతనంగా నిర్వహిస్తున్న క్షుద్ర పుత్ర సినిమాకు గురువారం స్థానిక నాగేశ్వరరావు టింబర్ డిపోలో టిడిపి నాయకులు క్లాపు ఇచ్చి ప్రారంభించారు. పొదిలి మండల పరిధిలో మరో 10 రోజులు పాటు షూటింగ్ నిర్వహించడం జరుగుతుందని దర్శక, నిర్మాతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శీను, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీజి వర్ధంతి



చీరాల, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో గాంధీ తన సిద్ధాంతాలతో పోరాడి విజయం సాధించారని టీడీపి పట్టణాధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం చీరాల నల్లగాంది విగ్రహానికి చీరాల శాసన సభ్యులు మాలకొండయ్య ఆదేశాలతో గజవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు ఆచరణ యోగ్యమైన నేటి యువత గాంధీ సిద్ధాంతాలతో నడవాలని అన్నారు. ప్రశాంతమైన చీరాల పట్టణంలో గాంధీ సిద్ధాంతాలతోనే శాసన సభ్యులు మాలకొండయ్య ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో గజవల్లి శ్రీను, కోండ్రు రతన్ బాబు, కాగితాల ఆంథోని, గుమ్మ వెంకటేశు, మిర్తీ మస్తాన్, గజవల్లి సాయి, రామాంజనేయులు, ఆజాద్ పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలను సన్మానించిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వివేమనలను గురువారం టిడిపి పట్టణ , మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని టిడిపి నాయకులు ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో టిడిపి తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వర రావు, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, జిల్లా నాయకులు పొల్లా నరసింహారావు, మాదాల వారిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య, కల్లూరి సోమయ్య,, తానికొండ వెంకట్రావు, షేక్ అల్లా బకాష్, కళ్యాణ్, బొడ్డు సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# కళావేదిక, సౌచాలయాలు ప్రారంభం






చీమకుర్తి, మేజర్‌న్యూస్: లయన్స్ డిస్ట్రిక్ట్ 316హెచ్ గవర్నర్ లయన్ పి.గోపీచంద్ గురువారం చీమకుర్తి లయన్స్ క్లబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్ఎస్పి కాలనీలోని ఎంపీపీ స్కూల్లో నిర్మించిన కళా వేదికను ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు నూనె హేమ సుందరం తన తల్లిదండ్రుల పేరు మీద ఈ వేదికను నిర్మించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్మించిన సౌచాలయాలను ప్రారంభించారు వీటిని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ ప్రముఖ పారిశ్రామికవేత్త చలవాది బద్రి నారాయణ ఏర్పాటుచేశారు. అలాగే స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్మిస్తున్న ఐరన్‌షెల్టర్ కళావేదిక బాత్రూంలను పరిశీలించారు. చీమకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన భవనాన్ని, గురుకుల పాఠశాలలో నిర్మించిన ఆడిటోరియాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, వైస్ గవర్నర్ ఆర్ లక్ష్మీనారాయణ, లయన్స్‌క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జవహర్, అధ్యక్షులు నూనె హేమ సుందరం డిస్టిక్ చైర్పర్సన్ చలవాది బదరీ నారాయణ లైన్స్ క్లబ్ డైరెక్టర్ చదవాలి చలువాది రమేష్ సెక్రటరీ ఎస్ అంజిరెడ్డి ట్రెజరర్ సిహెచ్ పార్థసారథి నూనె వంశీకృష్ణ వేమూరి సుబ్బరామయ్య డిస్టిక్ లియో చైర్మన్ నూనె అనుదీపు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మాధ్యమ పాఠశాలలను తెలుగు, అంగ్ల మాధ్యమ పాఠశాలలకు అనుసంధానం ఆపాలి

### డిఈవోకి రూట విజ్ఞప్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జి.ఓ నెం117 రద్దు అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునర్నిర్మాణం లో భాగంగా ఉర్దూ పాఠశాలలను, ఉర్దూ సెక్షన్ పాఠశాలల తరగతులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలుగు లేదా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గాని, నమూనా పాఠశాలలలో గాని అనుసంధానం లేదా తరలింపు చేయరాదని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ (రూట ఏపీ) ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ అన్వర్ బాషా, ప్రధాన కార్యదర్శి ఎం. డి. సనావుల్లా, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రూట నాయకులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఉర్దూ మీడియం పాఠశాలలను బలోపేతం చేయాలని డి.ఇ.ఓని కోరారు.



ప్రతి ఉర్దూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో పి పి 1, పిపి 2 తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రుట ప్రకాశం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ సమీవుల్లా బాషాలు ఉన్నారు.

# స్టడీ అవర్‌ను పరిశీలించిన డీఈఓ కిరణ్‌కుమార్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన స్టడీ అవర్ నిర్వహిస్తుందని విద్యార్థులు అందరూ స్టడీలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవిని ఆదేశించారు. గురువారం కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం ఎనిమిది గంటలకు జరుగుతున్న స్టడీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్టడీ అవర్ కు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా స్టడీ అవర్‌కు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి, ఆంగ్ల భాష, ఉపాధ్యాయుడు జిలాని, శరత్చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## సీఐ,ఎస్ఐ, తహసిల్దార్‌లను సన్మానించిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వివేమనలను గురువారం మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాదాల వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మూగచింతల మాజీ సర్పంచ్ గోరంట్ల రమణయ్య, సొసైటీ డైరెక్టర్ రామాపురం కొండలు, తల మల్ల వెంకట్రావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఏఎస్సైను సన్మానించిన గునుపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న ఏఎస్సై టీవీ సత్యనారాయణ ను బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, బొకే అందించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మైనార్టీ నాయకులు షేక్ యాసిన్, సరైనోడు ఉన్నారు.

## దోర్నాల కుర్రోడికి గోల్డ్ మెడల్




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఢిల్లీలో జరిగిన ఖేలో భారత్ పోటీలలో వాలీబాల్ క్రీడా విభాగంలో షేక్ అరాఫత్ భాష ఆటలో కనపరిచిన ప్రతిభకు గోల్డ్ మెడల్ దక్కింది. గోల్డ్ మెడల్స్ సాధించారు. వాలీబాల్ హ్యాండ్ బాల్ క్రీడలలో అత్యంత ప్రతిభకన బరిచి అలాగే వాలీబాల్, హ్యాండ్ బాల్ క్రీడలలో క్రీడా కారులు ఉండడం చాలా సంతోషకర మైన విషయమని వారి స్నేహితులు అభినందనలు తెలిపారు. దీంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి దక్కిన గౌరవంగా అందరూ భావిస్తున్నారు. శుభా కాంక్షలు తెలిపారు.

## సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక పెద్ద బస్టాండ్ సర్కిల్లో సీఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలు ఆపి తనిఖీ చేసి జరిమానా కింద ఈ చలానాలు కట్టించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమనలు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాలో అవకతవకలు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



మార్కాపురం, మేజర్‌న్యూస్ : ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా నిరంతరం క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ముఖ్యంగా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్‌తో కలిసి డివిజన్ పరిధిలోని పరిస్థితులపై ఆరా తీశారు. సి.పి.డబ్ల్యు.ఎస్, ఎం. పి.డబ్ల్యూ.ఎస్, డి.పి, చేతిపంపుల మరమ్మతులను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభించి 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి వనరులు లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరాపై కలెక్టర్ చర్చించారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాలో ఎలాంటి అవకతవకలు లేకుండా దృష్టి సారించాలని అధికారులకు దిశనిర్దేశం చేశారు. ఇందుకు సంబంధించిన యాప్ ను కలెక్టర్ ఈ సందర్భంగా ఓపెన్ చేసి ప్రత్యేకంగా పరిశీలించారు. గత ఏడాది తాగునీటికి ఇబ్బందులు ఎదురైన ప్రాంతాలలో పరిస్థితిని మరోసారి పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, ఎర్రగొండపాలెం, తర్లుపాడు, దోర్నాల, కేకేమిట్ల, గిద్దలూరు, దొనకొండ, పొదిలి మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. తాగునీటి సమస్య ఉంటే ప్రజలు తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావటానికి వీలుగా డివిజన్ స్థాయిలో ఒక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఎస్‌ఈ డి.బాలశంకర్, డి.ఎల్.డీ.వో శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లు, తహసీల్దారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ.లు, ఈ.ఓ.పి.ఆర్.డిలు పాల్గొన్నారు.

# ప్రజల్లో నమ్మకం పెరిగేలా పనిచేయాలి

## సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

## కాలయాపన చేస్తే చర్యలు

## తర్లుపాడు, కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయాల్లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ





తర్లుపాడు, కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: తక్షణమే పరిష్కరించదగిన సమస్యలను కూడా పరిష్కరించకుండా కాలయాపన చేస్తే సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. గురువారం ఆమె తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆరా తీశారు. రెవెన్యూ సదస్సులో అర్జీ ఇచ్చిన ఒక వ్యక్తితో ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా ఫోనులో మాట్లాడారు. 'అధికారులు మీతో మాట్లాడారా మీ సమస్యను అడిగి తెలుసుకున్నారా.. అని సదరు అర్జీదారుని నుంచి కలెక్టర్ వివరణ తీసుకున్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. భూముల మ్యుటేషన్ ప్రక్రియలో నిబంధనలు పాటించాలని పునర్ఘాటించారు. ఈ ఒక్కరితోనే ముగించబోనని, రెవెన్యూ సదస్సులో అర్జీలు ఇచ్చిన ప్రజలతో ర్యాండంగా తాను ఫోనులో మాట్లాడతానని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా చేద్దాములే, చూద్దాంలే అంటూ క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేస్తున్న సమయంలో తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపిడివో చక్రపాణి ప్రసాద్, వీఆర్వోలు ఉన్నారు. దీనికి ముందుగా కొనకనమిట్ల తహసీల్దార్ కార్యాలయాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు.

# స్వయం ఉపాధి రుణాలు మంజూరుకు దరఖాస్తులు స్వీకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం స్వయంఉపాధి పథకంలో భాగంగా బిసి కార్పోరేషన్, ఈడబ్ల్యూఎస్ కింద బ్యాంకుల ద్వారా 50 శాతం రాయితీతో ఋణాలు మంజూరుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖా స్తులు కంప్యూటరీకరణ నమోదు చేయించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.రంగసుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు బిసి-ఏకు 10యూనిట్లు 22 లక్షలు బిసి-బికు ఓబీయం యంయస్ కింద 6 యూనిట్లు 11 లక్షలు, బిసి-డికు ఓబీయంయంయస్ కింద 18 యూనిట్లు 34 లక్షలు, బిసి-డి జనరిక్ మెడికల్ షాపు 1యూనిట్ 8లక్షలు, బిసి-ఇ ఓబీయంయం యస్ 2యూనిట్లు 4లక్షలు కలిపి మొత్తం 37యూనిట్లు 79లక్షలు జనరిక్ ఒకటి 8 లక్షలు మంజూరు చేస్తారని ఎంపిడిఒ తెలిపారు. అదే విధంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు సంబంధించి కులాలవారీగా రెడ్డికి 4 యూనిట్లు 6 లక్షలు, జనరిక్ మెడికల్ షాపు 1 యూనిట్ 8 లక్షలు, కమ్మ కులస్తులకు 2 యూనిట్లు 4 లక్షలు జనరిక్ మెడికల్‌షాపు 1 యూనిట్ 8 లక్షలు క్షత్రియ కులస్థులకు 1యూనిట్ 2 లక్షలు కలిపి మొత్తం 7యూనిట్లకు 12లక్షలు జనరిక్ మెడికల్ షాపులు 2యూనిట్లకు 16లక్షలు ఋణాలు మంజూరు చేయనున్నట్లు అర్హత కలిగినవారు కేటాయించిన బ్యాంకుల పరిధిలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కంప్యూటరీకరణ నమోదు చేయించుకోవాలని 30 నుండి ఫిబ్రవరి 7 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.

# జిల్లాకు రూ.123.31 కోట్లు ఎన్టీఆర్ భరోసా నిధులు విడుదల

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో 2,84,637 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.123 కోట్ల 31 లక్షల 58 వేల రూపాయలు విడుదల అయ్యాయి. యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పథకము క్రింద గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి 1న ఉదయం 5 గంటల నుండి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు వారి ఇంటి వద్దనే 300 మీటర్లు పరిధిలో మాత్రమే పంపిణీ చేయనున్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం 01.02.2025 ఉదయం 5.00 గంటలకు మొదలై సాయంత్రంలోపు 99 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేయనున్నారు. పెన్షన్ లబ్ధిదారులందరికీ ముందుగా సమాచారం ఇచ్చి అందరూ 1న అందుబాటులో ఉండేలా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృధి అధికారులకు, మున్సిపల్ కమీషనర్లకు, నియోజకవర్గ, మండలస్పెషల్ ఆఫీసర్లు పెన్షన్ పంపిణీలో పాల్గొనుచున్న సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది అందరు పెన్షన్ పంపిణీ చేయుటను ఉదయము 5 గంటలకు ప్రారంభించి మొదటి గంటలోపల లాగిన్ అయ్యేలా పర్యవేక్షణ చేయనున్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో ఐటిఎం యూనివర్శిటీ సేవలు

## ఒంగోలులో ఇండియా ఆథరైజ్డ్ కార్యాలయం ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో సుమారు 350 ఎకరాలలో నిర్మితమై ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చెరవేసిన ఐటిఏం యూనివర్సిటీ తమ సేవలను ఇప్పుడు తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఒంగోలు పట్టణంలోని రంగరాయుడు చెరువు వద్ద సౌత్ ఇండియా ఆథరైజ్డ్ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ రవిశర్మ, అడ్మిషన్ కోఆర్డినేటర్ ఆశిష్ గార్గ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం రవిశర్మ మాట్లాడుతూ 24 దేశాల్లో 131 కోర్సులలో 12 వేల మంది విద్యార్థులను కలిగి ఉందన్నారు. 1997లో కళాశాలగా ప్రారంభమై నేడు విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకుందని తెలిపారు. ఇతర దేశాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఐటిఎం యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్నారు. ఒంగోలు బ్రాంచ్ ఆఫీసర్ సుమంత్ మాట్లాడుతూ దక్షణ భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామని తెలియజేశారు. ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఐటిఎం యూనివర్సిటీని ఎంచుకొని మంచి భవిష్యత్తును పొందవచ్చు అన్నారు. అత్యధిక మంది విద్యార్థులకు జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, డాక్టర్ వెంకట శివప్రసాద్, దొంతు కిషోర్ నాయుడు, సాయి కిరణ్, సాయి తేజ, రాము తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలి

## ఎస్‌బిఐ ఆర్‌వోను కోరిన రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్ న్యూస్: నిరుద్యోగ యువతకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలని విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. గురువారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఓ గుణేశ్వరరావును మర్యాపూర్వకంగా కలిశారు. వినతి రూపంలో సమస్యను వివరించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం బ్యాంకుల ద్వారా 35శాతం రాయితీతో నిరుద్యోగ యువతను పారిశ్రామికవేత్తలుగా చూడాలన్న కలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టినా కొన్ని బ్యాంకులు కొన్ని కారణాల వల్ల తిరస్కరిస్తు న్నారన్నారు. దీని వల్ల నిరుద్యోగ యువత విద్యార్థి ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి వెంటనే స్పందించి నిరుద్యోగ యువతీ, యువకులకు రుణాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్, జిల్లా విద్యార్థి నాయకులు కార్తీక్, కరుణాకర్, కృష్ణ, సూర్య, మరిదాస్, జాగృతి రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, సాయి, సురేంద్రలు ఉన్నారు. త్వరలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో సిబిల్ స్కోర్ మీద కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసే విధంగా ముందుకు నడుస్తామని అన్నారు.

# రెండు గంటల్లో చెరువులో రొయ్యలు మాయం

## లబోదిబోమంటున్న ఆక్వా రైతు, పోలీసులకు ఫిర్యాదు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : జనవరి రెండు గంటల వ్యవధిలో సుమారు 5 లక్షల రూపాయలు విలువ చేస్తే రొయ్యలను చెరువుల్లో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే... అల్లూరు రెవెన్యూ పరిధిలోని కొత్తపట్నం రైటింగ్ హోం కెనాల్‌కు ఉత్తర వైపు గల సర్వే నంబర్ 2319/8, 9లోని సుమారు నాలుగున్నర ఎకరాలు పొలంలో బత్తల రామాజీ సాగు చేసుకుంటున్నారు. ప్రతిరోజు భార్యాభర్త లిద్దరూ పొలంలో కాపలా ఉంటారు. అయితే భోజనం కోసం రాత్రి 11 గంటలకు సమయంలో ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి రెండు గంటలకు వెళ్లగా ఈ లోపు గుర్తు తెలియని వ్యక్తులు రొయ్యల చెరువులో రొయ్యలను దొంగతనంగా వలవేసి పట్టుకుని వెళ్లిపోయి నట్టు గుర్తించారు. చెరువులో ఉన్న ఫ్యాన్‌కు వల చుట్టుకోవడం వల్ల తెగిపోయి ఫ్యాన్ ఆగిపోవడంతో, వలలో వచ్చినంత వరకు దొంగలు గుట్టుచప్పుడు లేకుండా పట్టుకొని వెళ్ళిపోయినట్టు చెప్పారు. రెండు గంటలకు రాగానే చెరువుగట్టుపై రొయ్యలు పడి ఉండడం, ఫ్యాన్ తిరగకుండా ఆగి ఉండడం గమనిం చిన రైతు చెరువులో రొయ్యలు అపహరణకు గురయ్యా యని గమనించి కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఈనెల 26, 29, 30 తేదీల్లో వరుసగా మూడు రోజులపాటు 600 కేజీలు నుంచి 800 కేజీలు రొయ్యలు దొంగిలించబడ్డాయని వెల్లడించారు. వీటి విలువ 5 లక్షల వరకు ఉంటాయని బాధితుడు తెలిపారు. ఎస్సై సుధాకర్‌బాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించి దర్యాప్తు కొనసాగించారు.

## ఫైలేరియా వ్యాధి పై ర్యాలీ




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు పి హెచ్ సి పరిధిలో వరల్డ్ నెగ్లెక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్ డే సందర్భంగా గురువారం ఫైలేరియా ర్యాలీ భట్టిప్రోలు పుర వీధుల్లో నిర్వహించారు.జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఎం గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రజలకు దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి బోదకాలు,డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.పి హెచ్ సి పరిధిలో ఈ ర్యాలీలో డాక్టర్ డి ఎల్ పద్మజ డాక్టర్ భావన,సబ్ యూనిట్ ఆఫీసర్స్ వైవి కృష్ణయ్య సూపర్వైజర్స్ ప్రసన్న బాబు,ఎం యల్లయ్య, ఏఎన్ఎంలు,ఎంఎల్ హెచ్పిలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడలకు అందాల పోటీలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామంలో నిర్వహించిన వర్ష శాఖ ఆధ్వర్యంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గోకుల మిషన్ వారి సౌజన్యంతో లేక దూడలకు అందాల పోటీలో ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ డాక్టర్ కె బాల శంకర్, డిప్యూటీ డైరెక్టర్ ఏ హెచ్ తెనాలి డాక్టర్ వై పద్మావతి పాల్గొన్నారు. గేదె దూడలు62 పాల్గొనగా వాటిలో ప్రధమ ద్వితీయ తృతీయ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గర్భకోశ వ్యాధి గల 52 గేదెలకు చికిత్స చేశారు 200 గేదెలకు,50 దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బాపట్ల డాక్టర్ టి శంకర్రావు, పశువైద్యాధికారులు డాక్టర్ ఎం వనజలక్ష్మి, డాక్టర్ రేచల్ దివ్య, డాక్టర్ మహేష్, గ్రామ సర్పంచ్ ఉప్పు చెంచులక్ష్మి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీజీ 77వ వర్ధంతి (అమర వీరుల సంస్మరణ దినోత్సవం ) కార్యక్రమం గురువారం జరిగింది. రోటరీ కోశాధికారి మలాది శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మీరా బంకు దగ్గర గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ సత్యం, అహింస యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహా వ్యక్తి బాపూజీ అని,గాంధీజీ ఆలోచనలు, దేశప్రజలకు స్ఫూర్తినిస్తుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, సంధిరెడ్డి శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, ఉబ్బా దేవ పాలన, జ్యోతి చంద్రమౌళి, చామర్తి గురు శేఖర్, సయ్యద్ అంజాద్ భాష, మలాది శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమారి , తమ్మన శ్రీనివాసరా వు, ఊటుకూరు ఉమా అన్నపూర్ణ, కొండముది బాపూజీ పాల్గొన్నారు.

## కోడ్ అమల్లో ఉన్నందున సహకరించండి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల వారికి తేది 29-01-2025 న వెలువడిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి పట్టభద్రుల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున. అన్ని రాజకీయ పార్టీల వారు ప్రధాన రోడ్ల నందు అంతర్గత రోడ్ల నందు ఉన్న ఫ్లెక్సీలు, జెండాలు తక్షణమే తొలగించాలని కోరారు. తొలగించని ఎడల పురపాలక సంఘం వారి ద్వారా తొలగించబడునని తెలియజేశారు.

# గ్రంథాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల శాఖా గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ మున్నం చిన్నసుబ్బారెడ్డి అధ్యక్షతన జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ రవాణాశాఖ విశ్రాంత అధికారి మన్నెం గుడేర, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి నాగరాజు, మెడికల్ షాప్ యజమాని అల్లూరి శివరామరాజు తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. డాక్టర్ మున్నం చిన్నసుబ్బారెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధ హస్తాలలో ఉన్న భారత దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన ప్రముఖులలో మహాత్మాగాంధీ ప్రధానపాత్ర వహించారన్నారు. బారిష్టర్ విద్య చదువుకున్న మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అహింస, శాంతి, సత్యం ఆయుధాలుగా భారతదేశ దాస్య శృంఖలాలు తెంచటం కోసం దేశ ప్రజలందరినీ ఏకంచేసి పోరాడిన నాయకులలో ప్రముఖ పాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ పోస్టల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అధికారి సుబ్బరాజు, ఓటికుండ శ్రీనివాస్ రెడ్డి, మన్నెం ఉదయ భాస్కర్, సూరి నాగమల్లేశ్వరరావు, కోటయ్య, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వే డుకలు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు బి.సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ దివ్య నందగుప్తా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ జి.ఎల్.సుధారాణి ఆధ్వర్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాంతి అహింస సత్యాగ్రహం మానవత వాదాలను ఆచరించి గాంధీజీ భారతీయులకు స్వాతంత్ర్యం సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచండి: సిపిఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రంలో నూతన జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ప్రస్తుత గ్రంథాలయాల్లో ఫిబ్రవరి 23 న జరుగు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు వేలాదిమంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని వారికి ప్రభుత్వం భరోసా కల్పిస్తూ స్టడీ మెటీరియల్ అందజేయాలని డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జెల్ది భాగ్య శ్రీధర్. బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు ఏజీ కాలేజీ ఎదురుగా ఉన్న టౌన్ హాల్ కళాక్షేత్రం న్యూస్ పేపర్స్ క్లబ్ ఆవరణలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కొలువులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను ప్రభుత్వం స్థానిక గ్రంథాలయాల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో విద్యా కేంద్రంగా వెలసిల్లుతున్న బాపట్ల మినీ బాసరగా ప్రసిద్ధి చెందుతూ అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు వేల మంది విద్యార్థులు సిద్ధమయ్యారని వారి ప్రతిభ కనబరచుటకు పరీక్ష పోటీలలో ఉత్తీర్ణత సాధించడానికి వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ లాండ్స్ నిధులు కింద జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు కోటా నాగరాజు, న్యూస్ పేపర్ క్లబ్ పాటకులు బి నాగసాయి, మోహన్ గోపి, జో బాబు, చింతా శంకర్రావు, బి వెంకట్రావు, బి వెంకటేష్, షేక్ రఫీ, అల్లూరి పవన్, వంశి, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి: డాక్టర్ హేమప్రియ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామస్తులు గేదలకు, దూడలకు నట్టల నివారణ మందులు సకాలంలో వేయించాలని పశు వైద్య అధికారిని హేమ ప్రియ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని కొత్తపాలెం పాతూరు గ్రామంలో పశు సంరక్షణ శాఖ, మరియు శ్రీ సత్యసాయి సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం డైరీ నుండి శ్రీనివాసరావు మరియు కూచినపూడి పశు వైద్య అధికారిని హేమ ప్రియా పాల్గొని మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు, సరైన సమయంలో టీకాలు వేయించాలని సూచించారు. పున్నయ్య శాస్త్రి మినరల్ మిక్సర్లు మరియు కాల్షియం మందులు అందించారు. సంగమేశ్వర శాస్త్రి గ్రామానికి 100 జామ మొక్కలు అందజేశారు.

# నువ్వులు, మినుములు సాగు లాభాదాయకం




దర్శి, మేజర్‌న్యూస్: రైతులు వేసవి పంటలుగా నువ్వులు, మినుము పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి వ్యవసాయాధికారులకు సూచించారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో జనవరి మాసానికి సంబంధించి శిక్షణ, సందర్శన కార్యక్రమానికి అధ్యక్షత వహించి వ్యవసాయ అధికారులు ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం నీటి వసతి ఉన్న రైతులు, నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులందరూ కూడా నువ్వులు లేదా మినుము పంటని వేస్తే పంటగా సాగు చేసుకుంటే మంచి లాభదాయకదా దిగుబదులను పొందవచ్చు అని సూచించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ప్రతినిధిగా ఒంగోలు నుంచి విచ్చేసిన సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ రైతులందరూ కూడా ఖరీఫ్ పంటలను తగిన సమయంలో కోసుకొని తగినంత తేమ ఉండేంతవరకు ఎండలో ఆరబెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ సిహెచ్ వరప్రసాదరావు మేరకే వ్యవసాయ అధికారులు, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త హరిత అలాగే కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మానస జిల్లాలోని వివిధ వ్యవసాయ సబ్ డివిజన్ ల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానంలోని ప్రయోగ క్షేత్రాలను వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు సందర్శించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతి వేడుక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భట్టిప్రోలు వాసవి క్లబ్,వాసవి క్లబ్ కుబేర వనిత వారి ఆధ్వర్యంలో భట్టిప్రోలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు,రథం సెంటర్ నందు గల జాతిపిత విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా తూనుగుంట్ల శ్రీధర్,బొలిశెట్టి శ్రీనివాసరావు,బూర్లె రామప్రసాద్, శనగపల్లి శ్రీనివాసప్రసా దగుప్తా,శనగపల్లి రవీంద్ర, క్లబ్ మెంబర్లు,వైద్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బూర్లె వెంకట చంద్రశేఖరరావు,సెక్రటరీ కొత్త నాగ వెంకట రవితేజ, ట్రెజరర్ విడెల శ్రీనివా స రావు, వాసవి కుబేర వనిత క్లబ్ ప్రెసిడెంట్ మద్దుల లక్ష్మి ప్రియ, సెక్రటరీ తూనుగుంట్ల బేబీ రాణి,ట్రెజరర్ మద్దుల వెంకటలక్ష్మి పర్యవేక్షించారు.

## ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పంట కాలువల పూడికతీత



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సాగునీటి కాలువలు విచ్ఛిన్నం కావడంతో పంటపొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఉపాధి హామీ పథకం ద్వారా మరమ్మతులు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.అందులో భాగంగా మండలంలోని పెనుమర్రు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా సాగునీటి కాలువల మరమత్తు పనులను గురువారం చేపట్టారు. గ్రామ మాజీ సర్పంచ్ మన్నే పసి, ప్రస్తుత ఉప సర్పంచ్ రాజుల ఆధ్వర్యంలో ఉపాధి కూలీలచే పనులు ప్రారంభించారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు వాసవి క్లబ్ మరియు వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తునుగుంట్ల వెంకటసుబ్బరావు,వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బొలిశెట్టి రాంబాబు, క్లబ్ అధ్యక్షులు కూనం లక్ష్మయ్య ,క్వీన్స్ క్లబ్ అధ్యక్షులు ఆలపాటి అనూష ,టి.విజయ కుమార్, కె.చంద్ర,కె. రామకృష్ణ, కృష్ణమూర్తి, టి.లలిత బాబు,నాళం అనిత ,కూనం పరమేశ్వరి,ఆలపాటి ప్రసన్న ,తవ్వా కృష్ణకుమారి పాల్గొన్నారు.

# నీలం కృషితో భూఆక్రమణదారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు



తాళ్లూరు, మేజర్‌న్యూస్ : చింతలపాలెం దళితుల భూమిని ఆక్రమించి పంటను నష్టం చేసిన ఎడ్ల మల్లయ్య ముఠాపై దళిత నేత నీలం కృషితో గురువారం ఎట్టకేలకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయింది. క్రైమ్ నెంబర్ 3/25 తాళ్లూరు పోలీస్ స్టేషన్, తాళ్లూరు మండలం చింతలపాలెం గ్రామంలో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా 10 ఎకరాలు ఎస్సీ, ఎస్టీ భూమి లేని కూలీలు సాగు చేసుకుంటున్నారు. ఆ పక్కనే ఉన్న 50 ఎకరాల్లో సొంత భూములు ఉండి కూడా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు 50 ఎకరాలు అగ్రకులాలు ఆక్రమించుకున్నారు. మరలా అదే భూస్వాములు ఈ 10 ఎకరాల ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్నా భూమిపై కన్నేసి కబ్జా చేశారు. గత సంవత్సరం జూలై 14వ తేదీన దళితులు సాగు చేసుకుంటున్న సజ్జ పంటను ట్రాక్టర్‌తో దున్నించి మూడు లక్షల ఆస్తి నష్టం కలిగించాడు. దర్శి డిఎస్పికి ఎస్పీ పంపించిన ఫిర్యాదును కూడా తాళ్లూరు ఎస్సై విజయ్ కుమార్ అగ్రకుల భూకబ్జాముటకు కొమ్ము కాశి కేసు కట్టలేదు. ఈ క్రమంలో బాధ్యత దళిత సాగుదారులు దళిత నేత నీలం నాగేంద్రరావుని ఆశ్రయించారు. మరలా కలెక్టర్, ఎస్పీలు, జాతీయ ఎస్సీ కమిషన్‌కు నీలం నాగేంద్ర ఎస్సీ ఎస్టీ కేసు కట్టకపోవడంపై ఫిర్యాదు చేశాడు. ఎట్టకేలకు ఆరు నెలల తర్వాత గురువారం దర్శి సిఐ వై. రామారావు దళితులు సాగు చేసుకుంటున్నా భూమిని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య సమక్షంలో పరిశీలించారు. బాధితులందరినీ విచారించారు. దళిత నేత నీలం నాగేంద్రరావు ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదుపై సుప్రీంకోర్టు ఆదేశాల కాపీని దర్శి సీఐ రామారావుకు చూపించారు. ఎస్సీ ఎస్టీ ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించే ప్రభుత్వ అధికారులపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయవచ్చని తెలిపారు. అంతట దర్శి సీఐ రామారావు ఆదేశాలతో తాళ్లూరు ఎస్సై మల్లికార్జున రావు దళితుల భూమి ఆక్రమించిన ఎడ్ల మల్లయ్య ముఠాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. ఎడ్ల మల్లయ్య ముఠాను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశాడు.

## మినరల్ వాటర్ వేడి చేసి త్రాగవచ్చా? అలా త్రాగితే ఏమౌతుంది...!



శీతాకాలం మరియు వర్షాకాలం ప్రారంభం కావడంతో, జ్వరం, జలుబు, తలనొప్పి, అనారోగ్యాలు, ఉబ్బసం మరియు తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు పెరుగుతూనే ఉంటాయి. ఆ సందర్భాలలో నీరు ఎక్కువ దాహంతో పడుతుంది. మీరు ఎంత శుభ్రమైన నీరు తాగినా, మీరు ఎప్పటికీ సంతృప్తి చెందరు. ఆ సమయంలో మన నాలుకకు వేడి నీటిని త్రాగడం తప్ప వేరే మార్గం ఉండదు. చల్లని, వర్షాకాలం చలి మరియు వర్షాకాలంలో మీరు ఎంత నీరు తాగినా,గొంతులో పొడి పెరుగుతూనే ఉంటుంది. ఇలాంటి సమయాల్లో దాహం కోసం వేడినీరు తాగుతారా? వీటికి కలుషితమైన నీరు అనుమానంతో సాధారణ నీరు తాగాలా లేక మినరల్ వాటర్ తాగాలా అనే గందరగోళం మీకు ఉంటుంది. మీరు దాని గురించి ఇక్కడ తెలుసుకోచ్చు. మినరల్ వాటర్ వేడి చేయ వచ్చా? మన శరీరానికి అవసరమైన ఖనిజాలు, మినరల్ లవణాలు మరియు శుద్ధి చేసిన లవణాలతో కలిపి మినరల్ వాటర్ వేడిచేసి త్రాగితే, దానిలోని అన్ని పోషకాలు పోతాయి అని మనలో కొందరు వినే ఉంటారు. కాబట్టి నిజం ఏమిటి? శుద్ధి చేసిన నీరు సాధారణంగా మనం బయట నీరు కొని తాగుతాం. కొన్ని నిర్దిష్ట బ్రాండ్లు మినహా అన్నీ ఆర్వో. అది శుద్ధి చేసిన నీరు. మనలో కొందరు కొన్ని వేలు ఖర్చు చేసి మన సొంత ఇళ్లలోనే ఇన్‌స్టాల్ చేసుకుంటారు. అంటే మనం తాగడానికి శుద్ధి చేసిన నీటిని ఉపయోగిస్తున్నాం. పోషకాలు అయిపోతాయా? శుద్ధి చేసిన నీటిలో ఉన్న అధిక భాస్వరం లాంటి లవణాలు శుద్ధీకరణ సమయంలో విడుదలవుతాయి. అది కాకుండా ఇతర పోషకాలు విడుదల చేయబడవు. భాస్వరం ముగిసిన తర్వాత, ఇది సాధారణ తాగునీటిలా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని సాధారణ నీటి మాదిరిగానే వేడి చేయవచ్చు. అందువలన పోషకాలు విడుదల చేయబడవు. బాక్టీరియా నీటిని మళ్లీ మళ్లీ వేడి చేయవచ్చా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. మీరు మళ్లీ వేడి చేసి త్రాగవచ్చు. తద్వారా నీటిలోని పోషకాలు విడుదల కావు. సాధారణంగా మనం ఒక విషయం అర్థం చేసుకోవాలి. నీరు బాహ్య మాధ్యమం లాంటిది. వేడి మరియు గాలి దానిపై పడినప్పుడు, అవి నీటిని ప్రభావితం చేయటం ప్రారంభిస్తాయి. నీటిలో గాలి మరియు వేడి బ్యాక్టీరియా ఏర్పడటం ప్రారంభిస్తుంది. ఇది సాధారణ నీరు, శుద్ధి చేసిన నీరు మరియు మినరల్ వాటర్‌కు వర్తిస్తుంది. ఎంత సమయంలో మీరు వాటర్ బాటిల్ లేదా మినరల్ వాటర్ బాటిల్ తెరిచిన తర్వాత 24 గంటల్లో వాడటం మంచిది. లేకపోతే అందులో బ్యాక్టీరియా పెరగడం ప్రారంభమవుతుంది. అందుకే మినరల్ వాటర్ బాటిల్స్ కూడా మళ్లీ తాగి విస్మరించాలని, తిరిగి వాడకూడదని వారు అంటున్నారు. ఎత్తైన ప్రాంతాలలో సాధారణంగా నీటి శుద్ధీకరణ వ్యవస్థ పాశ్చాత్య దేశాలకు మరియు మన దేశాల మధ్య చాలా తేడాలు కలిగి ఉంది. ఎత్తైన ప్రదేశాలలో, స్వచ్ఛమైన జలపా తాల నుండి నీరు శుద్ధి చేయబడి, అవసరమైన నిష్పత్తిలో సోడియం, పొటాషియం, మెగ్నీషియం మరియు కాల్షియం వంటి ఖనిజాలతో కలుపుతారు. అది నిజంగా మినరల్ వాటర్. స్వేదన మినరల్ వాటర్ తాగవద్దు. ఇటువంటి స్వేదనం అదనపు ఖనిజాలను పనికిరానిదిగా చేస్తుంది.




## యంఆర్పీఎస్ లక్ష డప్పుల కార్యక్రమంపై ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి అధ్వర్యంలో హలోమాదిగ చలోహైదరాబాద్ లక్షడప్పుల కార్యక్రమాన్ని వేలాదిమంది మాదిగ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోఇంచార్జి జెపి రాజు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు, గుంతచెన్నంపల్లె, నల్లమడు గుల, కోవిలంపాడు పంచాయతీల పరిధిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ అధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించనున్న లక్షడప్పులు వేలగొంతు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలం నుండి భారీసంఖ్యలో తరలిరావాలని హలోమాదిగ చలో హైదరాబాద్ లక్షడప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు, ఆయా గ్రామాల మాదిగ సోదరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో బిజెపి నేతలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు పివి శివారెడ్డి కుమారుని నిశ్చితార్థం వైజాగ్ ఆర్‌కె బీచ్ కాన్వెన్షన్ హల్ విశాఖపట్నంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గము శ్రీనివాసులతో కలసి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ బీజేపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్య వర్గ సభ్యులు రాజ శేఖర్, వెంకటేష్, నాయకులతో కలసి పాల్గొన్నారు.

## శివకుమారిని పరామర్శించిన తిరువీధుల

బాపట్ల మేజర్ న్యూస్: మాజీ అగ్నిమాపక ఇన్స్పెక్టర్ చంబేటి మోహన్ రావు భార్య శివకుమారి ని బాపట్ల ఏరియా వైద్యశాలలో బాపట్ల జిల్లా యానాది హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిరువీధుల శంకర ప్రసాద్ పరామర్శించారు. బాపట్ల పట్టణం పెదనందిపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర చంబాటి శివకుమారి, కూతురు అనిలా ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తుతెలియని ద్విచక్ర వాహనం దారుడు ఢీకొని వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంలో శివకుమారికి తలకు, కుడి కాలుకు గాయమై బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి బాపట్ల ఏరియా వైద్యశాల ఔట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు నమోదు చేయించారు. త్వరగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శంకర్ ప్రసాద్‌తో పాటు గిరిజన నాయకులు పాల్గొన్నారు.





## ఉండవల్లి శ్రీదేవి జోలికి వస్తే సహించం

### అసభ్యంగా మాట్లాడిన సస్పెండ్ జడ్జిని అరెస్ట్ చేయాలని డిఎస్పీకి సుజన్‌మాదిగ ఫిర్యాదు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గౌరవప్రదమైన జడ్జి వృత్తిలో ఉండి సస్పెండ్ అయిన రామకృష్ణ మాదిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ శాసన సభ్యురాలు ఉండవల్లి శ్రీదేవిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించు కోకుంటే ఊరుకునేది లేదని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ హెచ్చరించారు. బుధవారం ఒంగోలులో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పిని కలిసి ఆతయనపై చర్యలు తీసుకోవాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో సుజన్ మాదిగ బృందం ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా సుజన్ మాట్లాడుతూ మొన్నటి వరకు గౌరవప్రదమైన జడ్జి వృత్తిలో కొనసాగిన రామకృష్ణ, గత రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండ వల్లి శ్రీదేవిపై సభ్య సమాజం తలదించుకు నేలా, అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇటువంటి వ్యక్తిని సమాజంలో ఉండటానికి వీలులేదన్నారు. మహిళల పట్ల అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడిన రామకృష్ణ నాలుకను చీరేస్తామన్నారు. తక్షణమే సస్పెండ్ అయిన జడ్జి రామకృష్ణ మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున తగు మూల్యం చెల్లించుకుంటావని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి నాయకులు జయకుమార్ మాదిగ, శేఖర్ మాదిగ, అభిషేక్ మాదిగ, జేమ్స్ మాదిగ, సురేష్ మాదిగ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ, లేఅవుట్‌ల అనుమతులు ఇక సులభతరం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పురపాలక సంఘ పరిధిలోని భవన, లేఅవుట్ల అనుమతులు ఇక సులభతరం కానున్నాయని మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసెఫ్ పేర్కొన్నారు. గురువారం కనిగిరి పురపాలక సంఘము కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం సంబంధించి జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 5 గురించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గతంలో 300 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణము లోపున గల భవనములకు మాత్రమే అనుమతులు ఇస్తున్నార న్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆపైన విస్తీర్ణం గల భవనములకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు ఇవ్వనున్నారు. కానీ ప్రస్తుతం జి.ఓ.ఎం. ఏస్.నెం 5 ప్రకారం 300 చదరపు అడుగుల స్థల విస్తీర్ణము పైన గల భవనములకు మున్సిపాలిటీ వారే అనుమతులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నూతన గృహ యజమానులు తప్పనిసరిగా ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలన్నారు. అప్రూవల్ లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సువర్ణకుమార్ మాట్లాడుతూ ఇదివరకు అప్రూవ్డ్ లే అవుట్ కోసం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతి అవసరం ఉండేది కాగా ప్రస్తుతం మారిన జి.ఓ ప్రకారం మున్సిపల్ పరిధి లోని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ తమ్మనేని సుజాత, నాయకులు పులి శ్రీను, అరుణోదర్, సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని ఇల పావులూరు గ్రామంలో ఐటిసి వారి సహకారంతో గ్రామసిరి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గ్రామంలో జరుగుతున్న వరి, మిరప కంది. మినుము, పంటలపై ప్రాజెక్టు కోఆర్డినేటర్ బసవయ్య ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ మూలే రాధ రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు పలు పంటల మీద అవగాహన కల్పించాం రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామసిరి సిబ్బంది షేక్ మస్తాన్ వలి, బి శివకుమార్, కర్రీ నాంచార్లు పంచాయతీ కార్యదర్శి అంజమ్మ, సాయి కృష్ణ , ఐసిఆర్‌పిలు రైతులు హాజరయ్యారు.